Regd. No. H-18

విడి ప్రతి 30 పైసలు.

శుక్రవారం 16-7-71

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 43 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 28

మోటారు సైకిల్
వేలము

1966 మోడల్ రాయల్ - ఎన్ఫీల్డ్ బుల్లెట్ 21-7-71 తేది సాయంకాలం 4-30 గంటలకు వేలంలో విక్రయించబడును. మోటారు సైకిలును ఆఫీసు పనిచేయువేళలలో చూడవచ్చును.

నెల్లూరు ఫైనాన్స్ కార్పొరేషన్
602 కస్తూరిదేవి నగర్,
నెల్లూరు.

16-7-71 శుక్రవారమునుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో

TASTE THE BLOOD OF DRACULA
(మారణ రక్త రాకాసి)

భయంకర చిత్రం-కలర్.

కలెక్టర్ల సమావేశం:

## ఉద్యోగులతత్వాన్నే కాదు సహచరుల ప్రవర్తనలో మార్పుకు పూనుకోవాలి!

కలెక్టర్ల సమావేశం యేటా జరిగే కర్మ లాంటిది. ఈ సమావేశానికి రెవిన్యు మంత్రి అధ్యక్షత వహించడం, గవర్నరు ప్రారంభోపన్యాసం చేయడం, ముఖ్యమంత్రి ఇందులో ప్రసంగించడం పరిపాటి. ఇలాంటి సమావేశాల్లో సాధారణంగా భూమిలేనివారికి ఇళ్ళ స్థలాలు, ప్రభుత్వానికి రావలసిన ఇతర బకాయీల వసూళ్లు చర్చకు వస్తూ వుంటాయి. శాంతి భద్రతల నిర్వహణ కూడా చర్చకు వస్తుంటుంది. ఇలాంటివే మరికొన్ని పరిపాలనకు సంబంధించిన విషయాలను కూడా ఈ కలెక్టర్ల సమావేశాల్లో చర్చించడం కద్దు. అంతకు మించి ముఖ్యమైన ఇతర విషయాలపై చర్చలు, అధ్యయనం జరగడం నిర్ణయాలకు రావడం జరిగేదికాదు. అంతే పన్నులు, పన్నుల బకాయీలు వసూలు చేయడం ముఖ్యమైనది కాదని కాదు.

మా హైదరాబాదు విలేఖరి

జిల్లా స్థాయిలో ప్రభుత్వ యంత్రాంగానికి కలెక్టరు మూల స్తంభం. దాదాపు ప్రతి దశలో క్రింద చివరి నిర్ణయం తీసుకోవలసిన అధికారం అతని పేరే వుంటుంది. మూడు సంవత్సరాల క్రితం జిల్లాల్లో అభివృద్ధి పనులు ప్రజాళికకు సంబంధించిన వ్యయం సక్రమంగాను సత్వరంగాను సార్థకంగాను జరిపించాలంటే కలెక్టరుకు అందు కవసరమైన బాధ్యతతోపాటు అధికారం కూడా దఖలు చేయాలని అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎం. టి. రాజుగారి ప్రేరణపై ప్రభుత్వం కలెక్టరు అధ్యక్షతన జిల్లా అభివృద్ధి బోర్డులనుకూడా వేసింది. ఈ బోర్డుల మూలంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులతో కూడిన జిల్లా పరిషత్తుల గౌరవం మర్యాద సన్నగిల్లిపోతున్నాయని పంచాయితీ రాజ్య సంస్థలు గగ్గోలు పెట్టినా కలెక్టరు పదవికి బోర్డులద్వారా హస్తగతమైన అధికారాలను ఏమాత్రం తగ్గించలేదు. జనా కలెక్టర్లను వారి అధీనంలో జిల్లా పాలనా యంత్రాంగాన్ని ప్రభుత్వ సాంఘికార్థిక విధానాలకు కార్యరూపం ఇప్పించడానికి ఉపయోగించు కోవాలన్న అభిప్రాయం ప్రభుత్వానికి ఇటీవల వరకు కలగలేదు.

ఈ మధ్య కొన్ని జిల్లాల్లో అభ్యుదయ భావాలు కలిగి ప్రభుత్వ విధానాల వెనుక వున్న సాంఘిక ప్రయోజనంగమనించగల్గిన వుత్సాహవరులైన యువ కలెక్టర్లు కొందరు శ్రద్ధతీసుకుని సాంఘికంగాను ఆర్థికంగాను వెనుకబడిన వర్గాల చట్టబద్ధమైన హక్కులను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటే, స్థానిక అధికారపార్టీ అధినేతలు, వారి ప్రేరణపై ఉన్నతస్థాయిలో నున్న వారుకూడా ఆగ్రహం వహించిన సందర్భాలు సర్వసామాన్యమై పోతున్నాయి.

శాంతి భద్రతలను కాపాడడం విషయంలోకూడా పైనుంచి రాజకీయమైన వొత్తిడిమూలంగా కలెక్టర్లు నిష్పాక్షికంగా వ్యవహరించలేక పోతున్నారు. పాలనా యంత్రాంగంలో, ముఖ్యంగా తహశీలు ఆఫీసుల్లో జడత్వం, అసమర్థత అవినీతి లాంటి దురాచారాలను వదిలించడంలో కూడా కలెక్టర్లకు పలుకుబడిగల రాజకీయ వాదులే ప్రతిబంధకాలుగా తయారయారు. అంతే కలెక్టర్లందరూ సమర్థత, నీతినిజాయితీ మూర్తీభవించిన వారనికాదు. కాని ఇలాంటి సుగణాలుకలవారికి పైనుంచి ప్రోత్సాహం ప్రోద్బలం లభ్యంకాకపోతే

—తరవాత 6 వ పేజీలో

మైపాడు హత్యోదంతంలో ముద్దాయిలు



కళారాణి-చంద్రికారాణి హత్యల సందర్భంలో అరెస్టుగావింపబడి కోర్టుకు హాజరుపెట్టబడుతున్న ముద్దాయిలు- కొడాలి పూర్ణచంద్రరావు (టవల్ వేసుకొని మధ్యన జనంగుండా దూసుకొని వస్తున్నవ్యక్తి); ఆయన చాటునే ముఖంవంచిఅనుసరిస్తున్నఎస్. జి. మనోహరం. అటు ఇటు వున్నవారు కోర్టువద్ద మూగినజనం.

ఐ. ఓ. యఫ్. సి. వారి

తవుడు

మీ పశువులకు పుష్టికరమైనది, బలవర్ధకమైన పోషక పదార్థములు:

ప్రొటీన్స్: 15%, ఆయిల్ 2%

కలిగివున్నది. పచ్చితవుడుకంటె శ్రేష్ఠం. నున్నుధరకంటె తక్కువ.

—— దొరకు చోటు ——

చాముండీశ్వరీ ఫెర్టిలైజర్స్ అండ్ కో.,
జెమ్ముగార్డెన్సు (ఆత్మకూరు బస్టాండువద్ద)
నెల్లూరు-2.
ఫోన్: 1001.

ఒకసారి విచ్చేయండి!

మీకు నచ్చిన : బ్రాందీ - విస్కీ - రమ్ - జిన్ - బీర్

మరియు

మాంసాహారములకు ఆధునిక సౌకర్యములతో ఆనందమునుగూర్చు

క్వాలిటీ బార్ & కఫే

ట్రంకురోడ్డు - నెల్లూరు.

మటన్ బిరియాని - చికెన్ బిరియాని - మటన్ ఫ్రై - చికెన్ ఫ్రై, మటన్ రోస్టు - లివర్ - రొయ్య వేపుడు - ఆమ్లెట్ - గుడ్లు - చిప్స్ - ఎగ్ పకోటా - పరోటా - నెస్‌కాఫీ - స్పెషల్ టీ - బోర్నవిటా - ఓవల్‌టిన్ - కోకా-కోలా - ఫాంటా - గోల్డుస్పాట్ - కిస్మత్ మొదలగునవి వున్నవి. పార్శిల్సుకూడా యివ్వబడును.

ఇండ్లప్లాట్లు వేలము

శ్రీ వేణుగోపాలస్వామివారి తాలూకు నెల్లూరు టవునులో కొత్తహాలువద్దగల యుండు ఎడ్లులరేవు బ్రిడ్జిదగ్గర అనుకొని దక్షిణమునయుండు, వి. సి. నగరకు దక్షిణమునయుండు మాగాణిభూమిని య 18-38 ట్ల ప్లాట్లు, రోడ్లువేసి యీ సంవత్సరము ఆగష్టునెలలో వేలము వేయబడును. సదరు ప్లాట్లు ట్రంకురోడ్డు, కాలేజి, స్టోరుహౌసుపేటకు దగ్గరయున్నవి. సదరు ప్లాట్ల విస్తీర్ణము 40, 60 అంకణములనుండి 70 అంకణములవరకు విస్తీర్ణము కలిగియుండును. త్వరలోనే వేలము తేది, వేలము షరతులు ప్రకటించబడును.

— ఇట్లు, శ్రీ వేణుగోపాలస్వామివారి ధర్మకర్తలు —

1. శ్రీ ఆనం వెంకటరెడ్డిగారు (మేనేజింగ్ ట్రస్టీ)
2. శ్రీ ఆనం వెంకటరెడ్డిగారు
3. శ్రీ మన్నెం శ్రీనివాసరెడ్డిగారు
4. శ్రీ మజ్జిగ దశరథరామిరెడ్డిగారు
5. శ్రీ తుమ్మల దశరథరామిరెడ్డిగారు.

# వర్ణాంతరం గాకపోతే మనసమాజం వృద్ధికిరాదు

## ఆర్థికస్తోమతలేని బలహీనవర్గాలకు తక్కువ వడ్డీలతో బ్యాంకు అప్పులు?

"వెనకబడితే వెనకేనోయ్" అంతేనా?

ఇంకొక సందర్భంలో అది నిజమేగాని, మనం ఇప్పుడు దేశాన్ని వృద్ధిజేయదలచు కున్న విధానంలో అది నిజంకాదు. వెనకబడినవారిని వెనకనే వుండనివ్వము. వారిని ముందుకే తీసుక పోవడానికి ప్రయత్ని స్తున్నాము.

తమిళనాడులో వెనకబడిన తరగతుల కిచ్చిన సదుపాయాలను సమీక్షించడానికై ఒక సంఘాన్ని నియమించారు. ఆ సంఘం వారు చాల సిఫారసులు చేశారు. వాటిని

**వారం వార్తలు**

వివరంగా పరిశీలింతాం. ఇంతలోగా ఆ సంఘంవారు చేసిన ఒక సూచనపై చర్చింతాం.

వెనకబడినవారిలో నుంచి ముందుకు వెళ్లినవారుకూడా సదుపాయాలు పొందుతూ వాటిని వెనకబడిన తమ సోదరీ సోదరులకు అందకుండా చేయడం అన్యాయం గనక తొమ్మిదివేల రూపాయలకు పైగా సాలుకు ఆదాయం వచ్చేవారిని సదుపాయాలు పొందే తరగతినుంచి తొలగించ వలసిందని ఆ సంఘంవారన్నారు. ఇది లేస్తైన సూచన.

ఇదిగాక, ప్రభుత్వం ఇంకొకపని చేయ వలసివున్నది. ఆర్థికంగా బలహీనంగా వున్నవారనేకులు అగ్రవర్ణాలనబడేవారిలో వున్నారు. వారికి ఆత్యవసరంగా చేయూత నియ్యవలసి వున్నది.

ఇదిగాక మెరిట్ అనేదొకటున్నది. దానిని పొందడానికి అందరు కృషి చేసేటందుకు ప్రోత్సాహాలు చాలా అవసరం.

దీనితోపాటు మా సూచన మరొకటున్నది. పైన ప్రస్తావించిన సంఘంవారన్నట్లుగా వెనకబడివుండడం ఒకస్వార్థం కాకూడదు. అందుకు విరుగుడు అంతర్ వివాహాలే.

ప్రారంభంలోనే ముందటివారూ, వెనకటివారూ కలియనక్కరలేదు. ముందటివారిలో ముందటివారు, వెనకటివారిలో వెనకటివారు పెండ్లిపొత్తులు చేసుకోవచ్చును.

కనీసం ఒక్క కుటుంబంలో ఒక్క అంతర్ వివాహమన్నా జరగవలెను. అటువంటి కుటుంబాలకే వెనకబడినవారికిచ్చే సదుపాయాలు, ముందటివారికి లభ్యమయ్యే అవకాశాలు వుంటవని అందరం అంగీకరించి దానిని ప్రభుత్వనీతిగా, పబ్లిక్ వ్యావహారిగా నీతిగా పరిగణనకు తేవలెను.

అప్పుడే మనం మరికొంత కాలానికైనా ముందుకు పోగలము. లేకుంటే మళ్ళీ "వెనకబడితే వెనకేనోయ్" సుమా!

ఇక పైని ప్రస్తావించిన సంఘంవారు చేసిన మిగిలిన సిఫారసులను వినదాం: 1) భూమిహీనులకు భూమిని పంచేటప్పుడు హరిజనులతో సమానంగా అమిత వెనుకబడినవారికి పంపిణీ జరగవలెను. 2) వుద్యోగాలలో 25 నుండి 33 శాతం వరకు రిజర్వేషన్ వెనుకబడిన తరగతులవారికి వుండవలెను 3) ప్రతిఏడాది 500 (అయిదు వందలు) నర్సరీ స్కూళ్ళను అమిత వెనుకబడిన ప్రాంతాలలో పెట్టవలెను 4) కొంతకాలానికి దాని ఫలితాన్ని సమీక్షించవలెను 5) రెండుజతల దుస్తులు బడికివచ్చే పిల్లలకు ఉచితంగా ఇచ్చి వారిని ప్రోత్సహించవలెను. 6) స్కూల్ టీచర్లు ప్రతిరోజూ కొంతకాలం వెనకబడినవారికి సేవజేసే సంఘాలలో కృషిచేసే విధానం వుండవలెను. 7) ఎలిమెంటరీస్కూళ్ల పిల్లలకు పుస్తకాలు, పలకలు, పెన్సిళ్లు (సంవత్సరానికి ఒకరికి రూ. 5/-లకు మించకుండా) సప్లయి చేయవలెను. 8) ఆరు, ఏడు, ఎనిమిది తరగతుల పిల్లలకు స్కాలర్షిప్ వుండవలెను. స్కూల్ లేక హాస్టల్ లేక ఒక ప్రదేశంలో కాపురం అనే షరతు లేకుండా ఇది లభ్యంకావలెను. 9) 40 శాతం మార్కులు వచ్చినవారికే హైస్కూళ్ళలో స్కాలర్షిప్ ఇస్తున్నారు. ఇకమీద, పరీక్షలు తప్పకుండా వచ్చేవారందరికీ ఇవ్వవలెను. ద్రవ్యరూపేణా కాకుండా, వస్తురూపేణా స్కాలర్షిప్ ఇవ్వడం మంచిది. 10) మామూలు సహాయ వేతనాలుకాక, జిల్లా స్థాయిలో పోటీ పరీక్షల్లో (వెనకబడిన విద్యార్థుల్లో) ప్రతి ఏడాదీ ఇది వుండ

—కొరవ 8 వ పేజీలో




శ్రీ జి. సి. కొండయ్య నాయకత్వాన సోమశిల విషయమై 3 వతేది ఆత్మకూరులో జరిగిన ప్రజాప్రదర్శనం.

## ఇది విన్నారా?

- సుఖాడియా గాయబ్! కొన్నాళ్ళ క్రితం బ్యాంకాలలో ప్రధానమంత్రిని ఎదిరించిన ఆ పార్టీ ముఖ్యమంత్రుల్లో ఈయనొకడు. గుర్తున్నాడా? మిగిలినవారికి ఇదే నోటీసా?
- సోషలిజం అని అరుస్తూ పెండ్లింట్లు అంతంత అట్టహాసంగా చేయడం దోషం; సవరించుకోండి- అని ప్రధాన మంత్రి పార్టీ నాయకులకు వ్రాసింది. ముఖ్యంగా ముఖ్యమంత్రులను హెచ్చ

—కొరవ 8 వ పేజీలో

# మంగోలియారంగంలో రష్యా-చైనా తకరారు!

## యుగొస్లావియాలో రాష్ట్రాలకు అధికార సర్వస్వం అప్పగించిన మార్షల్ టిటో

రష్యా-చైనాల దాయాదిపోరు సరికొత్త రూపం ధరించింది. మంగోలియా ప్రాంతం రష్యా-చైనా సరిహద్దులలో వున్నది. 50 ఏండ్లుగా సోవియట్ యూనియన్- మంగోలియా రిపబ్లిక్ కలిసి ముందుకు పోతున్నవి- ఈ సంబంధాలను బలహీన పరచేవారికి ఇదే హెచ్చరిక: అటువంటి ప్రయత్నాన్ని సోవియట్ రాజ్యం

**లోకవృత్తం**

గట్టిగా ఎదిరిస్తుంది- అని కోసిగిన్ జులై 10 వ తేదీన మంగోలియా రాజధానిలో పలికినాడు. మంగోలియాలో కార్మిక-కర్షక విప్లవంజరిగి అయిదు దశాబ్దాలైనది. అనగా అదిలగాయతు రష్యాతో ఆ సీమకు బాంధవ్యం ఏర్పడింది.

ఈ బాంధవ్యాన్ని చెడగొట్టేదెవరు? చైనావారని అనుమానం. పూర్వం చైనా సామ్రాజ్యంలో మంగోలియా వుండేది. ఇప్పుడు మంగోలియా రక్షణపేరుతో సరిహద్దున సైన్యాలను అధికంగా రష్యా సమీకరిస్తున్నదని చైనా అనుమానం.

ఇప్పటి మంగోలియా పార్టీ-ప్రభుత్వం, రెండూ సోవియట్ రాజ్యానికే అనుకూలం. కాని, రష్యా-చైనాల వైరుధ్యాన్ని వినియోగించుకుని మంగోలియా అభివృద్ధిని ఎక్కువగా సాధించుకోవచ్చుననే వారెవరైనా వున్నారేమో? వారికి రష్యా ప్రధాని నుడువు ఒక హెచ్చరిక!

ఐహంకా, రష్యా-చైనాలకు తకరార్ రాకుంటే, మంగోలియా చైనాలోభాగంగా వుండడానికి రష్యన్లు ఆక్షేపించేవారు కారేమో?


సుమతి చెప్పలేదా? స్నేహంగా వుంటే ఎవరేమన్నా బాధలేదు. కాస్త వైరం రాగానే స్వల్ప భేదాలు పెద్దవైపోతవి. "కూరిమిగల దినములలో నేరము లెన్నడును గలుగనేరవు, మరియాకూరిమి విరసంబైనను, నేరములే తోచు చుండు నిక్కము సుమతీ!"

కమ్యూనిస్టులైనవారు ఇందులో ఆలోచించవలసిన అంశం ఏమంటే, ఒకనూతన్న సమాజాన్ని సృష్టించదలచి తాము పూనికతో వున్నాము గనక అల్లరిచిల్లర

—కొరవ 10 పేజీలో


# సుఫల ఎరువులను వాడి

## అధిక దిగుబడిని, హెచ్చు లాభాలను పొందండి




సుఫల—సంకీర్ణ రసాయన ఎరువులు అన్ని పైర్లకు సంకరజాతి పైర్లకు, అధిక దిగుబడి నిచ్చే వంగడములకు సాటిలేని ఎరువు.

ప్రధాన పోషకపదార్థములు నత్రజని, భాస్వరము, పొటాష్ కాక ఉపాహార పదార్థములు కేల్షియం, మెగ్నీషియం, సల్ఫర్ కూడ వీటితో మిళితమై యున్నవి, కనుక సుఫలను వాడి భూసారమును పెంపొందించుటయేగాక అధిక దిగుబడి కూడ సాధించండి.

సుఫల

15:15:15 (గులాబి)
18:18:9 (పసుపు)
20:20:2 (ఊదారంగు)
రంగులలో

ఉచిత భూసార పరీక్షకు వ్యవసాయ విషయాల సంప్రదింపు ప్రాంతీయ ఆఫీసు —
ది ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.,
ట్రాంబే యూనిట్
ఏరియా ఆఫీసు: 6-10-178 ఎ. హైదర్ రోడ్,
హైదరాబాద్-4.

PRATIBHA-600-10




నాణ్యమైన

# 60 నెం. స్పెషల్ కార్డెడ్

## "లక్ష్మి గణపతి" నూలు

## అధునాతనమైన యంత్రములతో తయారుచేయబడినది

త్వరలో **80, 100, 120** నెం. ఈజిప్షియన్ కూంట్ నూలు
చిలపలు మరియు కోన్సులలో తయారుచేయబడును.

మా సేల్సుడిపో నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలో కొలదిరోజులలో ప్రారంభించబడును.

## ది నెల్లూరు కో ఆపరేటివ్ స్పిన్నింగ్‌మిల్స్ లిమిటెడ్.

గ్రామ్సు: NELCOSPIN. పోస్టుబాక్సు నెం. 55 ఫోను: 588.

